
# ఘనంగా ఆంధ్రా కాపు సద్భావన సంఘం కార్తీక వన సమారాదన...

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ వంగా గీత**
**-కాపు ప్రజాప్రతినిధులకు, ప్రముఖులకు ఘన సత్కారం**



కాకినాడ రూరల్, నవంబర్ 20(ప్రభాతవార్త):ఆంధ్రా కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శుభం కాపు కళ్యాణ మండపంలో కార్తీక వన సమారాదన ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా పార్లమెంట్ సభ్యులు వంగా గీతా విశ్వనాథ్ ఉసిరి చెట్టు ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పూజా మందిరంలో కార్తీక మాస పూజలు అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయం 8, గంటల నుండే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సంబంధించిన కాపు ఎమ్మెల్యే లు ఎంపీ లు మాజీ మంత్రులు పార్టీలకు అతీతంగా విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, ప్రముఖులకు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు అధ్యక్షతన ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. మహిళలకు, పిల్లలకు ప్రత్యేక క్విజ్ , హౌసింగ్ ,ఆటల పోటీలను నిర్వహించి ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. నిరుద్యోగ కాపు యువతకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాపు కుటుంబ సభ్యులందరూ ఎంతో ఉల్లాసంగా, ఆనందంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కాపు సమారాధన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి మల్లిపూడి పల్లంరాజు , కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, జనసేన పార్టీ పిఏసి సభ్యులు పంతం నానాజీ, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, సుంకర పావని తిరుమల కుమార్, జమ్మలమడక నాగమణి రామశర్మ దంపతులు, సుంకర శివ ప్రసన్న, వరుపుల సుబ్బారావు, గట్టి సత్యనారాయణ, చిట్నీడి శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్,పుల్ల చందు, కరప జడ్పిటిసి సభ్యులు యాళ్ళ సుబ్బారావు, ఐ శ్రీను, ఇనకొండ పట్టాభి రామయ్య, అడబాల రత్న ప్రసాదరావు, కర్రీ చక్రధర్, నందిపాటి శ్రీను, బసవ చంద్రమౌళి, పాన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధవరపు శ్రీనివాసరావు, గోపిశెట్టి బూరయ్య, అరిగేల వెంకట కృష్ణారావు, ఆంధ్ర కాపు సద్భావన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తూర్పుగోదావరి కాకినాడ. కోనసీమ.

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

# ఆత్మీయ ఐక్యతకు చిరునామా శెట్టిబలిజ కార్తీక వన సమారాధన

## ఆకట్టుకున్న కాపు స్వాగత ఫ్లెక్సీలు

అమలాపురం రూరల్, నవంబరు 20 ప్రభాతవార్త : డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ కొంకాపల్లిలో మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం తనయుడు యువ నాయకుడు వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా, శెట్టిబలిజ కులస్థులు కలయికతో ఆత్మీయబంధాన్ని మరింత దగ్గిరయ్యి దృడ పరిచెందుకు అధిక సంఖ్యలో తరలి రావాలని తలపెట్టిన కార్తీక వన సమారాధన కార్యక్రమం భారీ ఏర్పాట్లు తో, ఆదివారం జరిగిన శెట్టిబలిజ కార్తీకమాస వనసమారాధన కు అశేషంగా శెట్టిబలిజ కులస్థులు ఐక్యతను చాటిచెపుతూ కుటుంబ సమేతం గా తరలి వచ్చి విజయవంతం చేశారు. కోనసీమ ప్రాంత మండలాల వారే కాక , ఉభయ గోదావరి జిల్లాలనుండి, ఇతర రాష్ట్రాల నుండి ఐక్యత భావంతో శెట్టిబలిజలు భారీగా తరలి వచ్చారు.
అమలాపురం కొంకాపల్లిలో భారీ స్టేజీ ,ఫ్లెక్సీలతో స్వాగత ఏర్పాట్లు చూపరలను ఆకట్టుకుంది, పిల్లలకు ఎగ్జిబిషన్ ఐటమ్స్ ఏర్పాటు, యువతకు ఛాలెంజ్ డ్ ఆటా పాటా పోటీలు, మ్యూజికల్ డే పారడే, ఎంతో ఉల్లాసం గా, సరదా గా సాయింత్రం సాగిన ఈ వన సమారాధన కు విచ్చేసిన అందరిని అలరించింది. ఆత్మీయబంధాన్ని ముఖ్యంగా వన సమారాధన కు వచ్చే శెట్టిబలిజలకు కాపు కులస్థులు స్వాగతం



పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం విశేషం. ఈ వన సమారాధనకు సుమారు 50 వేల మంది హాజరైనట్టు అంచనాలు చెపుతున్నాయి, ఈ కార్యక్రమంలో ప్రతీ అంశం జయప్రదం అయ్యేలా శెట్టిబలిజల యువత, సుభాష్ యువసేన శ్రమించిన తీరు అద్భుతం .


# ఉచిత వైద్య శిభిరాలు పేదలకు వరం ఎమ్మెల్యే చిట్టిబాబు



అయినవిల్లి , నవంబర్ 20 ( ప్రభాత వార్త ) : ఉచిత వైద్య శిభిరాలు పేద ప్రజలకు వరం లాంటిదని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.దివంగతనేత వైఎస్ఆర్సీపి రాష్ట్ర మాజీ కార్యదర్శి మిండగుదిటి మోహన్ 55వ జన్మధినం సందర్భంగా ఆయన స్వగ్రామమైన వీరవల్లిపాలెం గ్రామంలో ఆయన కుటుంబసభ్యులు అమలాపురానికి చెందిన సాయి విశ్వాస్ ఆసుపత్రి వైద్యులచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసిన వైద్యులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు ఉచితంగా మందులు పంపిణీ, వైద్య పరీక్షలు చేయించు కున్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసిలు గన్నవరపు శ్రీనివాసరావు ,బూడిద వరలక్ష్మి , ఎంపీపీలు మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు , దొమ్మేటి వెంకటేశ్వరరావు ,సొసైటీ చైర్మన్ లు కట్టకం శెట్టి ఆదిత్య, నంబూరి రాంబాబు, చిలువూరి సాయిరాజు, సరిపల్లి కనకరాజు, మట్టపర్తి రామారావు ,సర్పంచ్ వార జయ సావిత్రి లక్ష్మీ నరసింహరావ్స్ ,మిందుగుదుటి శిరీష్,మంతెన రవిరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్ర ప్రసాద్, వాసంశెట్టి తాతాజీ ,మిండగుదుటి చిన్ని,మిండగుదిటి రాంబాబు , అడపా రాంబాబు ,దామిశెట్టి బుజ్జి ,పినిపే ఉమా,మేడిశెట్టి రాజా, గుత్తుల నాగబాబు, కామన కృష్ణమూర్తి , వైద్యులు డాక్టర్ కెఎస్ హిమాని , ఎస్ వెంకటకృష్ణ , గంధం విశ్వనాథ్ ,ఎంఎస్విఎస్ఆర్ తారక ప్రభు తదితరులు పాల్గొన్నారు

# నా సేన కోసం నా వంతు రూ12 లక్షల విరాళం

అమలాపురం, నవంబరు20,ప్రభాతవార్త : అమలాపురం జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్ శేఖర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీకి రూ 12 లక్షల విరాళం అందించారు. శేఖర్ దంపతులు 6 లక్షలు, మరో 6 లక్షలు నల్లా శ్రీధర్, యాళ్ల సతీష్, లింగోలు పండు, సలాది రమణ,నూకల రాజా, ఆర్.డి.యస్.ప్రసాద్, పోలిశెట్టి కన్నా, సత్తి చిన్న, గంగాబత్తుల కిషోర్, వాకపల్లి వేంకటేశ్వరరావు, నల్లా వేంకటేశ్వర రావు, అల్లాడ రవి, కంకిపాటి గోపి కలిసి ఈ సహాయాన్ని సమకూర్చారు. జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి శనివారం నాడు హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇది అందచేయడం జరిగింది.



# దీప్తి రజతోత్సవ ప్రతిభా పోటీలకు కోనసీమ స్థాయిలో 350 మంది హాజరు.

మామిడికుదురు,నవంబర్20 ప్రభాతవార్త : డీ -ఫెస్ట్ 2022 పేరుతో త్వరలో జరగబోయే దీప్తి విద్యా సంస్థల రజతోత్సవాల్లో భాగంగా కోనసీమ స్థాయిలో మామిడికుదురులో ఆదివారం హై స్కూల్, జూనియర్ కళాశాల స్థాయిలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలకు 350 మంది విద్యార్థులు హాజరైనట్లు చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ తెలిపారు. స్థానిక దీప్తి డిగ్రీ కళాశాలలో జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో ప్రతభా పోటీలను తొలుత ఆయన ప్రారంభించించారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలకు రాజోలు, పి.గన్నవరం, మలికిపురం, మామిడికుదురు, మలికిపురం మండలాల నుంచి విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో విజేతలకు త్వరలో జరిగే డీ - ఫెస్ట్ లో బహుమతులు, ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారని సహాయ ప్రిన్సిపాల్ మోకా రంగారావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొని పోటీలను విజవంతంగా నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యాజమాన్యం పలు జాగ్రత్తలు తీసుకుంది. అలాగే హాజరైన విద్యార్థులకు అల్పాహారం అందజేశారు.



# ద్రాక్షారామం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన

రామచంద్రపురం నవంబర్ 20 ప్రభాతవార్త: ద్రాక్షారమం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా శ్రమిస్తున్నారని అన్నారు .అనంతరం మంత్రి నేరుగా లబ్ధిదారులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న తీరును అడిగి తెలుసుకుని, సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం గ్రామస్తులు మంత్రితో మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల సమస్య ఉందని ఇల్లు నిర్మించుకొనుటకు రుణాలు మంజూరు చేయాలని అదేవిధంగా స్థల సమస్యలు ఉన్నందువల్ల గృహం కట్టుకొనుటకు స్థలం మంజూరు చేయువలసిందిగా మంత్రివర్యులను కోరారు అదేవిధంగా ద్రాక్షారామం సచివాలయం-1 పరిధిలో ఉన్నటువంటి మసీదు కొరకు నిర్మాణం పూర్తి చేయుటకు సహాయం చేయాలని ముస్లిం పెద్దలు మంత్రివర్యులను కోరారు సమస్యలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు త్వరగా



పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా ఈ పనులు త్వరగా అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి ప్రతి గడపగడపకి తిరుగుతూ ఈ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ఇంకా ఈ సంక్షేమ పథకాలు నిరంతరంగా అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు.


# కిడ్నీ బాధితునికి గుడ్ సీడ్ ఆర్థిక సాయం



అమలాపురం, నవంబరు20,ప్రభాతవార్త : రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్న చల్లపల్లి పంచాయతీ అంబేద్కర్ నగర్ కు చెందిన కొల్లు భీమారావుకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించింది.గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గం వైఎస్సార్ సిపి యువజన నాయకుడు కుంచే రమణారావు ఆదివారం భీమారావు ఇంటికి వెళ్లి అతనికి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు.ఆర్థిక సాయం అందించిన రమణారావుకు బాధిత కుటుంబం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొల్లు దేవేంద్రుడు, పరమట సత్యనారాయణ, పరమట రాజేష్, ఏడుకొండలు, నాగాబత్తుల రాజకుమార్, దోనిపాటి సత్యనారాయణ, పోతుమూడి రాజేష్,కుంచే అర్జున్, శ్రీనివాసరావు, పోతుల సత్తిబాబు,కాట్రు మధు పాల్గొన్నారు.

# క్రియా పోటీల్లో మోడల్ స్కూల్ కి ద్వితీయ బహుమతి

శంఖవరం నవంబర్ 20 ప్రభాతవార్త : కాకినాడ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో జరిగిన క్రియ పిల్లల పండుగ రాష్ట్రస్థాయి పోటీల్లో జానపద నృత్యం జూనియర్స్ విభాగంలో 53 పాఠశాలలు పోటీ పడగా ఏపీ మోడల్ స్కూల్ శంఖవరం విద్యార్థులు రెండవ బహుమతి సాధించారుక్రియ పిల్లల పండగ ప్రతి ఏడాది రాష్ట్రంలో ఉన్న విద్యార్థులలో వివిధ రంగాలలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఒక గొప్ప వేదికగా నిలిచింది. నవంబర్ 20వ తేదీన జరిగిన సాంస్కృతిక పోటీలలో వివిధ వృత్తులను గురించి తెలియజేసే "చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి" జానపద గేయ నృత్యానికి జూనియర్స్ విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ శంఖవరం విద్యార్థులకు" రెండవ బహుమతి" వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ కె. కృష్ణవేణి తెలియజేశారు. బహుమతి గెలుచుకున్న విద్యార్థులు ఎస్.జయ,ఎస్. విజయ, శివ నాగ దుర్గ, వనితా శ్రీ, భవాని, నాగ దుర్గ, యశ్వంత్, పార్థు లను అభినందించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# ఏపీబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఇళ్ళ



రామచంద్రపురం నవంబర్ 20 ప్రభాత వార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణానికి చెందిన ఇళ్ళ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు దేరంగుల ఉదయ్ కిరణ్ నియామక పత్రం అందజేశారు. ఇళ్ళ గత 10 దశాబ్దాలుగా బీసీ ఉద్యమాల్లో చురుగ్గా ఉంటూ బీసీల సమస్యల పట్ల క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీల ఐక్యతకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బాధ్యతాయుత పదవిని అప్పగించిన దేరంగుల ఉదయ్ కిరణ్, సత్యనారాయణ, రాము, ప్రసాద్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు సంఘసేవకులు అభినందనలు తెలియజేశారు..!

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయం లో పోటెత్తిన భక్తులు



సఖినేటిపల్లి నవంబర్ 20, ప్రభాత వార్త: కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం దక్షిణ కాశీ గా ప్రసిద్ధి పొందిన దివ్య క్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి దేవాలయం లో పోటెత్తిన భక్తులు. ఆఖరి ఆదివారం కావటం విశేషం, ఉదయం నుండి స్వామివారి దర్శనానికి భారులుతీరిన భక్తులు, అయ్యప్ప స్వామి దీక్షా భక్తులు, భవాని భక్తులు, శ్రీ స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. నరసింహ సుదర్శన హెూమం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, శ్రీ వారి నిత్య అన్నదానం లో భక్తులకు త్వరగా అన్నప్రసాద వితరణ రెండు భాగాలుగా విభజించి, భక్తులు సమయం కలిసివచ్చే లా ఆలయ సిబ్బంది ఏర్పాటు చేసిరి. సుమారు 35 వేలు నుండి 40 వేలు భక్తులు స్వామివారి దర్శనం చేసినట్లు ప్రకటించారు. ఎటు చూసినా కారులమయం గా కనిపిచినది. సముద్ర తీరంలో సుమారు లక్ష పైనే పర్యాటకులు ఉన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, ఆలయ పర్యవేక్షకులు పి వి సారథి తెలిపారు.

# నూతనఅంబులెన్సులుప్రారంభం



కోరుకొండ నవంబర్ 20 (ప్రభాతవార్త) జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తితో రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, దంపతులు రాజానగరం నియోజకవర్గ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉచిత అంబులెన్స్ సేవలను ఆదివారం నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూ,గో జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి జనసేన జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కోరుకొండ మండలం గాదరాడ గ్రామ శివారులో ఉన్న ఓంశివశక్తిపీఠం ఆవరణలో ప్రారంభించారు. తొలుతగా బత్తుల వెంకటలక్ష్మీ అర్చకులతోప్రత్యేక పూజలు చేయించి ఈ అంబులెన్స్ సేవలకు పచ్చ జెండా ఊపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాజానగరం, కోరుకొండ, సీతానగరం, మండలాలకు ఒక్కొక్క వాహనం కేటాయించడం జరిగిందని మూడు రోజులపాటు ఆయా మండలాల్లో ఈ అంబులెన్సులు తిరుగుతాయని,వాటిపైఉన్న నెంబర్లు ప్రజలు తీసుకొని అత్యవసర సమయాల్లో ఆ నెంబర్లకు ఫోన్ చేస్తే ఏ ప్రాంతం నుండి చేసిన ఫోన్ వస్తే ఆ ప్రాంతానికి సంబంధించిన అంబులెన్స్ వారికి సేవలు అందిస్తారని తెలిపారు. వీటిని ఆవద నమయంలో రాజానగరం నియోజకవర్గ ప్రజలువినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోనుగూడెం సర్పంచ్ గళ్ళా రంగా, అడ్డాల శ్రీనివాస్, మట్టా వెంకటేశ్వరరావు,ప్రశాంత్ చౌదరి, కాండ్రేగుల పోసిరత్నం మద్దాల యేసుపాదం, మట్టా సుబ్రహ్మణ్యం, కొండాటి సత్యనారాయణ,చీకట్ల వీరాజు, బండి సత్యప్రసాద్, కర్రి దొరబాబు, ముత్యాల హరీష్ , యర్రంశెట్టి శ్రీను, అక్కిరెడ్డి వేణు, స్టాలిన్ ,వేగిశెట్టి రాజు, ముక్కపాటి గోపాలం, చాట్ల వెంకటేష్, తోట అనిల్ వాసు, కానవరం సూరిబాబు,సంగుల రమేష్, కొత్త తుంగపాడు మణికంఠ, తొరాటి శ్రీను, బోయిడి వెంకటేష్ , నాతిపాం దొరబాబు, గంగిశెట్టి రాజేంద్ర, చిక్కిరెడ్డి దొరబాబు, పిన్నమరెడ్డి విజయ్, మట్టా నాగేశ్వరరావు, అడ్డాల దుర్గాప్రసాద్, అడ్డాల దొరబాబు,అడ్డాల దుర్గా ప్రసాద్, చిట్టిప్రోలు సత్తిబాబు, సూల సతీష్ ,అరిగెల రామకృష్ణ , దొడ్డి అప్పలరాజు, బదిరెడ్డి దొర, మిరియాల సాయి, అడబాల అదివిష్ణు, నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి- ఏపీఎం

సీతానగరం నవంబర్ 20 ప్రభాతవార్త : ఈనెల 22వ తేదీన జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం మహాలక్ష్మి అన్నారు. ఏపీఎం మాట్లాడుతూ డిఆర్డిఏ పీడీ సుభాషిణి విడుదల చేసిన ప్రకటన మేరకు అందరూ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నెల 22వ తేదీన బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9గంటల నుంచీ జాబ్ మేళా జరుగనున్నదని యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్తంగా నిర్వహిస్తూన్న ఈ జాబ్ మేళాలో 15కంపెనీలకుపైగా 1000ఉద్యోగాలకు వివిధ విభాగాల్లో అర్హుల నుంచీ దరఖాస్తులు కోరుతూన్నాయని, ఈ మేళా కు పదవ తరగతి నుంచీ ఉత్తీర్ణులైన వారు అర్హులు అని అన్నారు. డిఆర్డిఏలో పనిచేస్తూన్న ఏపిఎంలు, వీవోఏలు, వీఓ లీడర్లు నిరుద్యోగులకు సమాచారం అందించేలా వారికి జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగాలు సాదించేందుకు సహకరించేలా అదేశాలిచ్చామని రాజమండ్రి, కడియం, రాజానగరం, కోరుకొండ, సీతానగరం, కొవ్వూరు, చాగల్లు, తాళ్ళపూడి మండలాల్లో సిబ్బందికి అదేశాలిచ్చామని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీడీ తెలిపారని ఎపిఎం మహాలక్ష్మి తెలిపారు.

# ఘనంగా కాపు కార్తీక మాస వనభోజనాలు



కొత్తపేట నవంబర్ 20 (ప్రభాత వార్త) : స్థానికంగా ఉన్న బండారు బుల్లి సత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపం ఆవరణంలో కార్తీక మాస శుభ సందర్భంగా తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 11వ వార్షికోత్సవం కాపు కార్తీకమాస వన భోజనాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ వనభోజనాలకి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకంపాలెం లో కార్తీక వనభోజనాలు జరుగుతుండగా తేనెటీగల దాడి, 25 మందికి గాయాలు.


ఆత్రేయపురం, నవంబర్ 20( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో కార్తీక వనభోజనాలు సందర్భంగా ఆలపాటి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో ఆటపాటలతో కాలక్షేపం చేస్తున్న సందర్భంగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేసి సుమారు 25 మందికి పైగా మహిళలను గాయాల పాలుచేసాయి. వీరిలో పదిమంది అపస్మారక స్థితికి చేరడంతో చికిత్స నిమిత్తం రావులపాలెం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇరువురు మహిళలకు ఐసీయులో చికిత్స అందిస్తున్నారు. ఆనందంగా జరుపుకునే వనభోజనాలు కార్యక్రమం తేనెటీగల దాడితో ప్రజల ఆందోళన చెందారు.

# ఆదర్శంగా నిలుస్తున్న... అపూర్వ నేస్తాలు



కడియం, నవంబర్20, (ప్రభాతవార్త)40ఏళ్ల క్రితం చదువుకున్న చిన్ననాటి నేస్తాలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కలుసుకుంటూ, ఆర్థికంగా వెనుకబడిన తోటి మిత్రులకు చేయూత నందిస్తున్న పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయమన్నారు ఎంపీపీ వెలుగుబంటి సత్య వరప్రసాద్. ఆదివారం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982- 83 లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కడియపులంక గాంధీ నర్సరీలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడియం ఎంపీపీ వెలుగుబంటి సత్య వరప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన నాటి విద్యార్థులకుటుంబాలకు చేస్తున్న సేవలను తెలుసుకొని ఎంపీపీ అభినందనలు తెలిపారు. స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ప్రతి ఒక్కరిని పేరు పేరునా అడిగి వివరాలు తెలుసుకున్నారు. మీరు చేసే ప్రతి సేవా కార్యక్రమంలోను ఎటువంటి సాయం కావాలన్న అందిస్తామన్నారు. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 60 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు కుటుంబ సమేతంగా ఇచ్చేశారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కృషి చేస్తూ, మిత్రులందరికీ ఒకే చోట కలుపుతున్న సహచర మిత్రులు కటికి రెడ్డి త్రిమూర్తులు, రంపం వెంకటేశ్వరరావు, వడ్డీ పద్మనాభం, ముద్రగడ మహేష్, కర్రీ యోహాను, చిక్కాల సూర్య నారాయణమూర్తి, పాటంశెట్టి రవి, గట్టి నరసయ్య మార్ని తమ్మారావును మిత్రులంతా అభినందించారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తీర్మానించారు.

# జడ్డంగి శివాలయంలో లక్ష బిల్వార్చన



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త : కార్తీక మాసం ఆదివారం సందర్భంగా జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన పూజాకార్యక్రమం జరిగింది..ఆలయ పూజారి పుల్లాబట్ల అంజనేయశర్మ శాస్త్రోక్తంగా విగ్నేశ్వరస్వామి పూజ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, నీరాజన మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణ పూజలను చేశారు. అనంతరం దాతలు సహకారంతో ఏ ర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. జడ్డంగి చుట్టుప్రక్కల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి పరమేశ్వరుని దర్శించుకున్నారు. భవానీ, శివమాల ధారణ భక్తులు తో ఆలయం నిండిపోయింది..

## తెలుగు మహిళ "మాట మంతి" కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన నల్లమిల్లి



అనపర్తి నవంబర్ 20 ప్రభాతవార్త : అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళ "మాట మంతి" కార్యక్రమం కార్యాచరణ,ప్రణాళిక గురించి మహిళా నాయకురాలతో చర్చించి, తెలుగు మహిళ "మాట మంతి" కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాలె విజయలక్ష్మి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి బేరా వేణమ్మ, రాష్ట్ర డ్వాక్రా - అంగన్వాడీ సాధికార కమిటీ ఉపాధ్యక్షురాలు చంద్రమళ్ళ సుభాషిణి,రాష్ట్ర డ్వాక్రా - అంగన్వాడీ సాధికార కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వనుం మల్లేశ్వరి,అనపర్తి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గౌతమీ, నాయకురాలు పాల్గోన్నారు.

# మండలంలో కార్తీక వనభోజనాల సందడి



రౌతులపూడి, నవంబర్ 20 ( ప్రభాతవార్త ): కార్తీకమాస ఉత్సవంలో భాగంగా ఆదివారం మండలంలో కార్తీక వనభోజనాలు సందడి జరిగింది. గిడజాం లో మండలకాపు,ఒంటరి, తెలగ, బలిజ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొని ఆహ్లాదం పంచుకున్నారు. ఆయా కులాలకు చెందినసర్పంచులు, ఎంపిటిసిలను దుస్సాల్వా కప్పి సత్కరించారు. అదేవిధంగా బలరాంపురం దరి తోటలో మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వన భోజనాలు నిర్వహించారు. ఉపాధ్యాయులంతా పాల్గొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. గంగవరం మల్లికార్జున స్వామి ఆలయం వద్ద విద్యార్థులు వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. వాడ వాడలా కుటుంబాలు వన భోజన సందడి చేశారు.

# గిరిజన ఆత్మ గౌరవ ఉత్సవంపై వ్యాసరచన



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త : అదివారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం శైలజ ఆధ్వర్యంలో గిరిజన ఆత్మ గౌరవ ఉత్సవ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మూడురోజులు పాటు ఈ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులను సోమవారం ఇస్తామని హెచ్. ఎం. అన్నారు. గిరిజన స్వాతంత్ర సమర యోధులు చరిత్రలను ప్రతీ విద్యార్ధినీ తెలుసుకోవాలని శైలజ వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం శైలజ, వార్డెన్ కోటం కన్నయ్యమ్మ, ఉపాధ్యాయులు సుజాత, శ్రీదేవి, నూకరత్నం, పద్మ, సత్యనారాయణ, హైమా, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధన లో ఆదిత్య కుటుంబ సభ్యులు



గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా వన సమారాధన కార్యక్రమం లో కుటుంబ సభ్యుల తో ఉత్సాహంగా జరుపుకున్నారు ఆదిత్య సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో ప్రకృతి ఒడిలో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఏటువంటి ఇబ్బంది పడకుండా ఆదిత్య యాజమాన్యం రవాణా, భోజన సదుపాయాలు కల్పించి సహరించిందని సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రేమిస్తున్నానని మోసం చేసిన యువకుడిపై కేసు

కొత్తపేట నవంబర్ 20 (ప్రభాత వార్త): వానపల్లి శివారు రామ్మోహ నరావుపేటకు చెందిన 14 ఏళ్ల బాలి కను అదే గ్రామానికి చెందిన యువకుడు ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసు కుంటానని కొంతకాలంగా నమ్మించి. ఈ నెల 10న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమ యంలో ఒకసారి శారీరకంగా కలిశాడు. మళ్లీ 12వ తేదీన బాలిక స్కూల్లో ఉండగా వెళ్లి తన ఫ్రెండ్ బర్త్ డేకు పలివెల వెళ్లివద్దామని చెప్పి తీసుకువెళ్లాడు. అక్కడ ఒక రూములో మేరీమాత ఫొటో ఎదురుగా తన జేబులోంచి గోల్డ్ ఉంగరం శిలువ గుర్తు గల రోల్డ్ తీసి, బాలిక వేలుకు తొడిగి, పెళ్లయిపోయిందని నమ్మించి, మరోసారి శారీరకంగా కలిశాడు. ఆ బాలిక పెద్దలకు తెలియగానే యువకుడు ముఖం చాటేశాడు. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని అదనపు ఎస్సై డి.శశాంక తెలి పారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త): గ్రామంలోని యువకులు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని పరిజ్ఞానం పెంపొందించుకోవాలని వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు ఉప సర్పంచ్ జాస్తి వసంత్ అన్నారు.గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మురారి సర్పంచ్ కుక్కల ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వాముల ఇరుముడి మహోత్సవం



పెదపూడి, నవంబర్ 20, ప్రభాతవార్త : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ శ్రీ మణికంఠ స్వామి దేవస్థానం వద్ద డి ఆర్ కె గురుస్వామి పీఠంలో 70 మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. తొలుత పీఠం వద్ద అయ్యప్ప స్వామి పూజ ముగించి అనంతరం మహాగణపతి హోమం ఆ తర్వాత గురు స్వాములు తేతలి వెంకటకృష్ణారెడ్డి, చిన్న గురుస్వామి, ద్వారంపూడి యువ రాజారెడ్డి గురు స్వామి,పోతురాజు లక్ష్మణరావు గురు స్వామి స్వాములకు ఇరుముడులు కట్టి శరణు ఘోషల మధ్య ప్రారంభమైంది. శబరి యాత్రకు వెళ్లే స్వాముల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఈ ఇరుముడి కట్టి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, స్వాములకు, మణికంఠ స్వామి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. స్వాములు ఇరుముడు శిరమున దాల్చి శబరి యాత్రకు బయలుదేరు వెళ్లారు.కార్యక్రమంలో రమేష్ రెడ్డి స్వామి, వీరబాబు స్వామి, రామప్ప స్వామి, శేఖర్ స్వామి, సతీష్ స్వామి,అల్లుడు శీను స్వామి,మల్లారెడ్డి స్వామి, గణేష్ స్వామి, డి ఆర్ కే గురుస్వామి, ఆశ్రమ స్వాములు, భక్తులు, పాల్గొన్నారు.

# కార్తీకం లో త్రిమూర్తుల పూజలు



బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్20 .బిక్కవోలు మండల వ్యాప్తంగా కార్తీక మాసం ఈ నెలంతా హిందువులు భక్తి శ్రద్దల తో అనేక పూజలు నిర్వహిస్తూనే వున్నారు. దేవాలయాలు అన్ని భక్తుల తో కిట కిట లాడుతూ ఉంటాయి. ఈ రోజు కార్తీక ఆదివారం కావడం వల్ల మహిళలు త్రిమూర్తుల పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రత్యేకత ఎక్కువగా భక్తులు తోటల లోనూ, వనాలను సందర్శిస్తూ అక్కడ వుండే చెట్ల వద్దనే పూజలు నిర్వహిస్తుంటారు.ఉసిరి చెట్టు విష్ణువుకు ప్రతీక అని,మారేడు చెట్టు శివుని ప్రతీక అని,మర్రి చెట్టు త్రిమూర్తుల నివాసం అని భావించి ఆ పూజలు కడు నిష్ఠ నియమాలు తో నిర్వహిస్తారు. ఈ రోజు మహిళలు బృందాలు గా ఏర్పడి చేలలో వుండే మర్రి చెట్టు ల వద్దకు వెళ్లి త్రిమూర్తుల పూజలు నిర్వహించారు.ఉదయం నే తోటల లోకి వెళ్లి మర్రి చెట్టు చూసుకొని దాని కింద శుభ్రంగా గోమంతో అలికి త్రిమూర్తులను ఆవాహన చేసి పూజలు నిర్వహించారు. ఇది ఐకమత్యం కు నిదర్శనం,బిజీ బిజీ జీవితాలకు ఒక చక్కని రిలీఫ్ గా కూడా భావించవచ్చు.స్వచ్ఛమైన మనసు తో పూజలు నిర్వహించి అక్కడే వంటలు చేసుకొని ప్రసాదాలు స్వీకరించి ఇంటికి రావడం ఒక దైవ సంకల్ప మానసిక ఉల్లాసం కలుగుతుందని భక్తులు కర్రి ఆది లక్ష్మి, మల్లిడి శాంత కుమారి,కొవ్వూరి నాగమణి,కొవ్వూరి లక్ష్మీ కాంతం,సత్తి పద్మావతి తదితర మహిళలు ప్రభాత వార్త తో అన్నారు.

# పరిసర గ్రామాల అభివృద్ధికి గ్రాసిమ్ సంస్థ చేయూత



బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్20.బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రాసిమ్ పరిశ్రమ పరిసర ప్రాంతాలు దొంతమూరు,బలభద్రపురం, నల్లమిల్లి వంటి గ్రామాలలో అభివృద్ధి పనులకు చేయూత అందిస్తుంది. పరిశ్రమ లు ఉన్న చోట అభివృద్ధి ఉంటుంది అనేది నిజం అని గ్రాసిమ్ సంస్థ రుజువు చేస్తోంది.ఒక పక్క జీవన భృతి కల్పిస్తూ,మరో పక్క గ్రామాలలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధికి చేయూత నందిస్తుంది.వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు ద్వారా మంచి నీటి సదుపాయం, కమ్యూనిటీ హాల్స్ ను నిర్మిస్తూ ప్రజల అవసరాలు తీరుస్తున్న గ్రాసిమ్ సంస్థ ఈ ప్రాంతం లో ఏర్పాటు అవ్వడం పై స్థానిక గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దొంతమూరు గ్రామంలో ఎప్పటి నుండో మంచి నీటి సమస్య ఉంది.గ్రాసిమ్ సంస్థ 75 లక్షల రూపాయలు వెచ్చించి వాటర్ ట్యాంక్ నిర్మించి ఇటీవల దానిని స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా నల్లమిల్లి గ్రామంలో 25 లక్షల రూపాయల తో సామాజిక భవనం నిర్మించి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. అంతకు ముందే గ్రామాలలో మంచి నీటి శుద్ధి కేంద్రాలు కూడా ఏర్పాటు చెయ్యడం జరిగింది. అదే విధంగా బలభద్రపురం లో జగన్నన్న కోలని లే ఔట్ స్థలం లెవిలింగ్ అక్కడ ఉన్న బూడిద తరలింపు లకు నిధులు కేటాయించి గ్రాసిమ్ సంస్థ తన వంతు సాయం అందించింది. పరిశ్రమ నిర్మాణం తో స్థానికంగా భూమి రేట్లు,గృహాల అద్దెలు ,వ్యాపారాల అభివృద్ధి పెరిగి ఆర్ధికంగా ప్రజలు అభివృద్ధి పొందారు. గ్రామంలో యువతకు ఉపాధి కలిగించే లా పరిశ్రమ వారు ఉద్యోగ నియామకాలలో స్థానికులకు అవకాశం ఇచ్చి మరింత సహకారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# స్నేహమేరా జీవితం- స్నేహమేరా శాశ్వతం



గండేపల్లి నవంబర్ 20 (ప్రభాతవార్త): స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ 1983 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు కార్తీక వన సమారాధన ఆదివారం గండేపల్లి మండలం మల్లేపల్లి లో దిడ్డి వీర వెంకట సత్యనారాయణ( పెద్ద శ్రీను) సతీమణి అలివేలు మంగతాయారు (అలివేలు) ల పామాయిల్ తోటలో ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి స్నేహితుల కార్తీక వన సమారాధన కార్యక్రమానికి హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి పిఠాపురం, పత్తిపాడు, జగ్గంపేట, ఇంకా ఇతర గ్రామాల నుండి స్నేహితులు వచ్చి, ఎంతో ఆనందంగా ఆటపాటలతో డ్యాన్సులతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన కేశవరపు వెంకట శ్రీనివాసన్( కె.వి), విశాఖపట్నం నుండి వచ్చిన మల్లె మొగ్గలు జనార్ధన్, శర్మ లు మాట్లాడుతూ 1983 సంవత్సరంలో జగ్గంపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకునేవాళ్ళమని, మేము మొట్టమొదటిసారిగా 2019 ఫిబ్రవరి 24వ తేదీన కాకినాడ రాయల్ పార్కులో గెట్ టు గెదర్ పెట్టుకోవడం జరిగిందని, కరోనా మహమ్మారి వలన రెండు సంవత్సరాలు కలవలేకపోయామని, అనంతరం 2021 మార్చి 20వ తేదీన రెండవ గెట్ టుగెదర్ జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో పెట్టుకోవడం జరిగిందని, ఆ తర్వాత మల్లేపల్లిలో మా మిత్రుడు దిడ్డి పెద్ద శ్రీను దంపతులు ఏర్పాటుచేసిన కార్తీక వనసమారాధన లో మా స్నేహితులు అందరితోటి చేసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# శివ నామ స్మరణ తో మారుమ్రోగిన ర్యాలి



ఆత్రేయపురం, నవంబర్ 20( ప్రభాతవార్త ) : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి శివ నామస్మరణతో మారు మ్రోగింది. నామాల ఏసు ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో సుమారు వంద మంది శివ దీక్షా మాలదారులు ర్యాలి గ్రామంలో శివ నామ స్మరణ తో, మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా ఊరెగారు, ఈ సందర్భంగా గురు స్వామి ఏసు మాట్లాడుతూ ఈ నెల 22 వ తేది మంగళవారం శివాలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో సప్తాహ మహోత్సవం.



శంఖవరం, నవంబరు 20, ప్రభాతవార్త శంఖవరం గ్రామంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుంచి స్వామి సన్నిధిలో 8వ సప్తాహ మహోత్సవము ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. సప్తాహ మహోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు చదువుల సాయికుమార్ శర్మ ఆలయ ప్రోత్సాహకులు దాసరిలోవరాజు శ్రీమతి కనక లక్ష్మీ, దాసరి వీర వెంకట సత్యనారాయణ శ్రీమతి దేవి దంపతులచే గణపతి పూజ నిర్వహించి కలశ స్థాపన గావించారు. ఈ సందర్భంగా దాసరి లోవరాజు మాట్లాడుతూ సప్తాహ మహోత్సవంలో సుమారు 30 గ్రామాల నుండి పలు భజన సమాజ బృందాలు పాల్గొని వారం రోజులపాటు భక్తి గీతాలు ఆలపిస్తారని తెలిపారు. ఆదివారం నిర్వహించిన భజన బృందం కు గ్రామానికి చెందిన దాసరి మాణిక్యాలు సతీమణి అమ్మాజీ అన్నదాత గా నిలిచారు. ఈ కార్యక్రమంలో వెలుగుల రాంబాబు, రేలంగి సత్తిబాబు, బొర్రా శ్రీను, కనిగిరి బాబ్జి, పాలపర్తి రమణ, కర్రి సత్తిబాబు గెద్దం శ్రీను, పేకేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల పట్ల స్నేహభావం కలిగి ఉండాలి




ఏలేశ్వరం నవంబర్ 20 (ప్రభాతవార్త): ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికుల పట్ల సిబ్బంది స్నేహభావం కలిగి ఉండాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్ బాపిరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆర్టీసీ డిపోలో జరిగిన సమావేశంలో బాపిరాజు మాట్లాడుతూ ప్రయాణికుల ఆర్టీసీ ఆదరణ పెంచేందుకు వారిపట్ల కండక్టర్, డ్రైవర్ మర్యాదపూర్వక ప్రవర్తన కలిగి ఉన్నాడే ఆర్టీసీకి ఆదరణ పెరుగుతుందని తద్వారా సంస్థ అభివృద్ధి పథంలోకి వస్తుంది అన్నారు. అనంతరం ఆయన ప్రయాణికుల సంతోషకరమైన వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సిబ్బందికి అందజేశారు. ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఈ వారోత్సవాల నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ రవాణా అధికారి డి త్రిమూర్తులు ఎడిసి కే త్రిమూర్తులు సిబ్బంది ఉన్నారు.

# అన్నప్రసాద ట్రస్టుకు రూ.లక్షా 11వేలు విరాళం



అయినవిల్లి, నవంబర్ 20 ( ప్రభాత వార్త ) : రాజమహేంద్రవరంకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం, అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని ఆదివారం దర్శించుకుని విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ.55,500లు, రూ.55,500లు విరాళంగా రెండు చెక్కులు వెరసి రూ.1,11,000లు ఆలయ చైర్మన్ నంబూరి వెంకట రమణరాజుకి అందజేస సినట్లు ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. వీరివెంట ఆర్య వైశ్య సంఘం నాయకులు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం



కొత్తపేట నవంబర్ 20, ప్రభాత వార్త : కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామము రాకుర్తివారిపాలెం లో జక్కంశెట్టి రమేష్ స్వామి ఇంటి వద్ద ఆదివారం అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వాముకు గ్రామస్తులు లకు భోజనం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి పడిపూజ, భజన కార్యక్రమము నిర్వహించారు. భక్తులకు అల్పహారము ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామివారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు, కన్నె స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ గిఫ్ట్ స్కీమ్ విజేతల ఎంపిక.



అమలాపురం,నవంబర్20,ప్రభాతవార్త : ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపోలో రాజమండ్రి పల్లె వెలుగు రూట్ లో ప్రవేశపెట్టిన గిఫ్ట్ స్కీమ్ రెండవ దఫాగా ఆదివారం లక్కీ డిప్ డ్రా తీసి విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ప్రయాణికులు రాజమండ్రి కి చెందిన హరికృష్ణ ప్రథమ బహుమతి, పెదపూడి హై స్కూల్ హెడ్మాస్టర్ త్రిమూర్తులు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. గెలుపొందిన విజేతలకు అమలాపురం డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అమలాపురం రవి బుక్స్ సెంటర్ అధినేత సత్య సాయి సౌజన్యంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ప్రతిమ కుమారి, ఓ పి ఆర్ ఎస్ ఇంచార్జ్ వరహాల బాబు,ప్రయాణికులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కులమతాలకతీతంగా విజయానికి కృషిచేశారు ఎమ్మెల్యే గొల్లపల్లి



యానం నవంబర్ 20, ప్రభాతవార్త :యానం నియోజకవర్గం యానాం శాసనసభ్యుడిగా తన విజయానికి కుల, మతాలకతీతంగా అన్ని వర్గాలు విశేష కృషి చేశారని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. ఆదివారం పెద్దిరెడ్డి వినాయకరావు యానం కాపు కళ్యాణ మండపంలో కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు గాజుల బ్రహ్మానందం అధ్యక్షతన నిర్వహించిన కార్తీక వన సమారాధన మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువకుడి నైన తనను ఎస్సీ, బీసీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయాలని తనను కోరారని ఆ విధంగా తాను గెలిచే వరకు శ్రమించారని దానిలో కాపుల సైతం భాగస్వామ్యంగా ఉన్నారన్నారు. అంతకుముందు పలువురు ఎమ్మెల్యే అశోకును దుస్సాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం వృద్ధులు, చిన్నారులకు దుస్తులను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, నల్లా వెంకన్న, తోటరాజు, మంచాల సాయి ,కోన కొండబాబు, కవల గణపతి ,కనకాల గోపాలకృష్ణ, కూనపురెడ్డి సూరిబాబు , అన్యం రామకృష్ణారావు, కమలాకర రావు నాయుడు, అరిశెట్టి రాజేష్ , గొర్రెల సత్యనారాయణ, ఇందుగుల సుధాకర్, తోట వినోద్, గొల్లపల్లి వీర్రాజు, చెక్కల అరుణ్, హంసాని రామలక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.

# "కాపుల" వనసమారాధనలో జమ్మలమడక సందడి



కాకినాడ రూరల్/పిఠాపురం నవంబర్ 20 (ప్రభాతవార్త) : కాకినాడ జిల్లాలో ఆదివారం జరిగిన కాకినాడ ,పిఠాపురం లో జరిగిన కాపు కార్తీకమాస వన భోజన మహోత్సవం లో వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు. వైసీపీ మహిళా నేత జమ్మలమడక చేతులు మీదుగా మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ ను దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. కాకినాడ ఆంధ్రా కాపు సద్భావన సంఘం మరియు కాపునాడు ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, కాపు సోదరీ, సోదరమణులు తో ఆమె ఉల్లాసంగా.. ఉత్సాహంగా పాల్గొన్నారు.పేరు, పేరునా అందరినీ ఆప్యాతగా పలకరించారు.కాకినాడ ఎంపీ వంగా గీత, కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి ఎం. ఎం. పల్లంరాజు,మాజీ మంత్రి,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు,కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి,సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాస్ తో పాటు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖుల తో జమ్మలమడక నాగమణి, దంపతులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

